

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

ప్రభుత్వ దాష్టీకానికి కడప జిల్లాలోని చేనేత కుటుంబం బలైంది. వైసీపీ నేతల కబ్జాకాండ నిండు కుటుంబం ఉసురు తీసింది. కబ్జారాయుళ్లతో పోరాడలేక బీసీ కుటుంబం ప్రాణాలు తీసుకుంది. మాటలకందని విషాదం ప్రతి ఒక్కరినీ ఆందోళనలో పడేస్తోంది. ఒంటిమిట్ట మండలం మాధవరంలో జరిగిన ఘటనకు సీఎం ఏం చెబుతారు?. ఎంత ఆవేదన చెందితే ఇలా ప్రాణాలు తీసుకుంటారో తెలుసా?. సొంత జిల్లాలో జరిగిన ఘటనపై జగన్ తక్షణం స్పందించాలి. ఆత్మహత్య ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. - నారా చంద్రబాబునాయుడు


25, 26 తేదీల్లో కుప్పంలో చంద్రబాబు పర్యటన 3

పద్మశాలీ కుటుంబాన్ని వైసీపీ నేతలే చంపేశారు: లోకేష్ 8

రాష్ట్రంలోనూ ఫోన్ ట్యాపింగ్ : బొండా 9


# కడపలోనూ గెలుస్తున్నాం

- 160కిపైగా ఎమ్మెల్యే, 24కిపైగా ఎంపీ సీట్లలో కూటమి గెలిచే ఊపు
- లోతుగా పరిశీలించి సీట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపిక
- సీట్లు త్యాగం చేసిన వారికి కూటమి అండ
- రాక్షసుడితో పోరాటం...అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలన్న చంద్రబాబు
- చంద్రబాబు స్ఫూర్తి, పవన్ ధైర్యం, మోదీ ముందుచూపే కూటమి బలమన్న నాదెండ్ల
- చంద్రబాబు, మోదీ నాయకత్వాల్లో ప్రగతి పరుగెడుతుందన్న బీజేపీ నేత శ్రీపాద
- పూర్తిస్థాయిలో ఓట్ల బదిలీకి కూటమి నేతల పిలుపు
- 2024 ఎన్నికల్లో విజయపథం పేరుతో అభ్యర్థుల వర్క్‌షాపు

- వివరాలు 2,3 పేజీలో..





## జగన్‌రెడ్డికి సిగ్గనిపించడం లేదా?

- ఇక్కడి గంజాయి స్మగ్లింగ్‌పై పొరుగురాష్ట్ర పోలీసులు చెప్పటం అవమానకరం
- ఎక్కడ గంజాయి దొరికినా మూలాలు రాష్ట్రంలోనే
- జగన్‌రెడ్డి పాపాలకు ప్రజలే శిక్షిస్తారు
- ధ్వజమెత్తిన చంద్రబాబు

4

## కడప జిల్లాలో వైసీపీ మూకల భూకబ్జాకు
## చేనేత కుటుంబం బలి

- భూబకాసురులతో పోరాడలేక బలవన్మరణం
- బీసీ కుటుంబం ఆత్మహత్యపై తీవ్రంగా స్పందించిన చంద్రబాబు
- కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- సొంత జిల్లాలో జరిగిన దారుణంపై జగన్ సమాధానం చెప్పాలని నిలదీత

3







ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు, పద్మావతి, వినయ (ఫైల్‌ఫోటోలు)

## చంద్రబాబు వస్తారు.. కష్టాలు తీరుస్తారు

- మహిళా శ్రామికశక్తితో మాటామంతి కార్యక్రమంలో భువనేశ్వరి

5

## రాష్ట్ర భవిష్యత్తుకోసమే మూడుపార్టీల పొత్తు!

- మైనారిటీలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం: లోకేష్

8



## పార్టీని ముందుకు నడిపించేది పసుపు సైనికులే

- ప్రజల సహకారం తోడైతే చంద్రబాబు మరిన్ని మంచిపనులు చేయగలరు
- దుర్మార్గపు పాలనను అంతం చేయడానికి ఓటే మన ఆయుధం
- సైకిల్‌కి అడ్డొస్తే తొక్కుకుంటూ ముందుకెళ్లండి
- సర్వేపల్లి ప్రజలకు భువనేశ్వరి పిలుపు

7

## నన్ను ఓడించేందుకు జగన్ రూ.300 కోట్లు పంపారు!

- పెన్షన్లు, సంక్షేమంపై పేటీఎం బ్యాచ్‌తో తప్పుడు ప్రచారం
- సంక్షేమాన్ని పరిచయం చేసిందే టీడీపీ
- ప్రజాప్రభుత్వం వచ్చాక ఇంకా మెరుగైన సంక్షేమం అందిస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

6



# కడపలోనూ గెలుస్తున్నాం

## 160కిపైగా ఎమ్మెల్యే, 24కిపైగా ఎంపీ సీట్లలో కూటమి గెలిచే ఊపు

- లోతుగా పరిశీలించి సీట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపిక
- సీట్లు త్యాగం చేసిన వారికి కూటమి అండ
- రాక్షసుడితో పోరాటం...అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలన్న చంద్రబాబు
- చంద్రబాబు స్ఫూర్తి, పవన్ ధైర్యం, మోదీ ముందుచూపే కూటమి బలమన్న నాదెండ్ల
- చంద్రబాబు, మోదీ నాయకత్వాల్లో ప్రగతి పరుగెడుతుందన్న బీజేపీ నేత శ్రీపాద
- పూర్తిస్థాయిలో ఓట్ల బదిలీకి కూటమి నేతల పిలుపు
- 2024 ఎన్నికల్లో విజయపథం పేరుతో అభ్యర్థుల వర్క్‌షాపు







అమరావతి :- రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయదుందుభి మోగించడం ఖాయమని, ఈ ఊపుతో కడప లోక్‌సభ సీటును కూడా గెలుచుకుంటామని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. కడప లోక్‌సభ అభ్యర్థి విషయంలో జిల్లా రాజకీయ పరిస్థితుల దృష్ట్యా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో 160కిపైగా శాసనసభ స్థానాలు, కనీసంగా 24 లోక్‌సభ స్థానాలు కూటమి గెలుస్తుందని , దేశవ్యాప్తంగా ఎన్డీయేకు 400 లోక్‌సభ సీట్లు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

శనివారం నాడు '2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయపథం' అన్న పేరుతో విజయవాడలో తెలుగుదేశం శాసనసభ, లోక్‌సభ అభ్యర్థులు, ఇతర నాయకులతో నిర్వహించిన వర్క్‌షాపులో చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యానే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయని, రాజకీయ ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు, ఇతర నియోజకవర్గాల ఇంఛార్జ్‌లతో విజయవాడలో శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, బీజేపీ నేతలు శ్రీపాద సత్యనారాయణ, పాతూరి నాగభూషణం కూడా పాల్గొన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రం గెలవాలంటే రెండు చోట్ల ఎన్డీయే ప్రభుత్వాలు ఏర్పడాలని, ఈ మూడు పార్టీలు కలిసి రాష్ట్ర భవిష్యత్‌కు వేసే పునాదితో 30ఏళ్ల పాటు ప్రయోజనం చంద్రబాబు చేకూరుతుందని అన్నారు.

### సీట్ల పంపిణీ-అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘ కసరత్తు

రానున్న ఎన్నికల్లో కూటమి భాగస్వాముల మధ్య సీట్ల పంపిణీ,అభ్యర్థుల ఎంపికపై అందరూ కలిసి సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నామని...దీని కోసం నిద్రలేని రాత్రులు కూడా గడిపామని చంద్రబాబు తెలిపారు. మూడు పార్టీలదీ ఒకటే ఆలోచన...నిలబెట్టిన ప్రతి అభ్యర్థి గెలవాలి. సామాజిక, రాజకీయ సాధికారిత ఆకాంక్షల నేపథ్యంలో రీ ఇంజనీరింగ్ లక్ష్యంగా సీట్ల పంపిణీ, అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. ప్రజల నుండి విస్తృత స్థాయిలో అభిప్రాయాలు సేకరించి, రాగ ద్వేషాలకు అతీతంగా టీడీపీ అభ్యర్థులను నిర్ణయించామని...జనసేన, బీజేపీలు కూడా అదే పనిలో ఉన్నాయని చంద్రబాబు చెప్పారు.

### త్యాగధనులకు కూటమి అండ

మూడు పార్టీల పొత్తులో భాగంగా కొందరు ఆశావాహులకు టిక్కెట్లు ఇవ్వలేకపోయామని, మరి కొందరికి వేరే కారణాల వల్ల టిక్కెట్లు లభించలేదని, అధికారంలోకి వచ్చాక వారందరికీ సముచిత గౌరవాన్ని కల్పిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఇలా టిక్కెట్లు రానివారిలో ప్రజల కోసం పోరాడి జైళ్లకు వెళ్లినవారు ఉన్నారని, వారందరికీ అండగా ఉంటామని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రం గెలవాలి, ప్రజలకు న్యాయం జరగాలి అని అనుకున్నప్పుడు కొన్ని త్యాగాలు తప్పవని, ఇదే పరిస్థితిని జనసేన, బీజేపీలు కూడా ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా టిక్కెట్లు ఆశించి నిరాశకు గురైన పలువురు టీడీపీ నేతల పేర్లను చెబుతూ ...వారు పార్టీకి చేసిన సేవలను గుర్తుచేశారు. రాష్ట్రంలో నెలకొన్న అరాచకాన్ని అంతం చేయడానికి ప్రతిపక్షాల ఓట్లు చీలకూడదనే ఉద్దేశ్యంతో, ఎంతో నిబద్ధతతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందుకొచ్చారని ప్రశంసిస్తూ, కొన్ని సీట్లను ఆ పార్టీ వదులుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

### జగన్‌రెడ్డి నీచ రాజకీయం

నేను చాలామంది ముఖ్యమంత్రులను చూశాను. జగన్ రెడ్డి లాంటి వ్యక్తి ఉంటాడు...ఇలాంటి రాజకీయాలు చేస్తాడని జీవితంలో ఊహించలేదు. రాజకీయాలను వ్యాపారం చేశాడు. జగన్ కు విలువలు, పద్ధతులు లేవు. ఏమీ లేకుండా అనునిత్యం అబద్ధాలు చెప్తూ ఐదేళ్లుగా బతికేస్తున్నాడు. ఒక ముఖ్యమంత్రిగా ఉండే వ్యక్తి ఇలా అబద్ధాలు చెప్పడం మామూలు విషయం కాదు. తప్పు చేశావ్ అని చెప్తే వారిపైనే పోలీసులను పంపి తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు. కేసులు వాదించేందుకు న్యాయవాదులకు కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. ప్రతిపక్షాలపై దుష్ప్రచారం చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పురంధేశ్వరి రాజీనామా చేసినట్లు... బీజేపీ, టీడీపీ పొత్తు తాత్కాలికమని నేను అన్నట్లు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. పురందేశ్వరి మా కుటుంబసభ్యురాలే కానీ అమె 30 ఏళ్లుగా వేరే పార్టీలో ఉన్నారు. ఒకే కుటుంబంలోని వారు వేరే వేరే పార్టీల్లో ఉండటం సహజం. దాన్ని రాద్ధాంతం చేస్తున్నారు. జనసేనతో సీట్ల పైనా అంతే తప్పుడు ప్రచారం చేశారు. అబద్దాలతో మళ్లీ అధికారం పొందాలని జగన్ రెడ్డి నీచరాచకీయం చేస్తున్నారు. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనిపిస్తోంది. రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి రానున్న రెండు నెలల్లో జగన్ బృందం ఇంకా నీచంగా వ్యవహరిస్తారు.'కూటమి ఏర్పాటు నేపథ్యంలో జగన్ రెడ్డి మత విద్వేషాలు సృష్టించడానికి కూడా జగన్‌రెడ్డి దిగజారతాడు. కనుక అభ్యర్థులంతా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు పిలుపు నిచ్చారు.

కడప అభ్యర్థి మాధవిరెడ్డి గన్నవరం వస్తుంటే ఆమెపై దాడికి దిగారు. గన్నవరంలో పోస్టర్లు తొలగించకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు.సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ఆమె ఫోటో తీయగా పేటీఎం బ్యాచ్ వచ్చి నానాయాగీ చేసింది. మీరేం చేస్తారో చేయండి నేను పోరాడతా అని మాధవి పోరాడింది. ఆ ధైర్యమే అందరిలోనూ రావాలి. బాబాయ్ గొడ్డలి వేటు ఘటనకు ఐదేళ్లు. సీబీఐ ఆఫీసర్ పైనా కేసు పెడితే ఆయన హైకోర్టు కు వచ్చి ముందస్తు బెయిల్ తీసుకున్నాడు. అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేసేందుకు వస్తే శాంతి భద్రతల సమస్య అని చెప్పి అరెస్టు చేయనీకుండా సీబీఐని పంపేశారు. అసలు వైసీపీకి చట్టం వర్తించదా లేక రాష్ట్రంలో చట్టం ఉండాలేదా అన్నది తెలియడం లేదని చంద్రబాబు అన్నారు.

### ఉగ్రవాది దావూద్ పాత్ర పోషిస్తున్న జగన్‌రెడ్డి

40 ఏళ్లుగా కష్టపడి ప్రజలు సంపాదించిన ఆస్తులను మెడపై కత్తిపెట్టి బెదిరించి జగన్ బృందం లాక్కుంటున్నారు. ప్రాణం తీస్తారనే భయంతో బయటకు చెప్పుకోలేని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారు. బ్యూరోక్రసీని దెబ్బతీయడంతోపాటు ఐఏఎస్, ఐపీఎస్‌లను భయపెట్టారు. వైసీపీ నేతలు చెప్పింది చేయకపోతే బదిలీలు లేకుంటే బెదిరింపులు చేస్తున్నారు. కొందరు అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. పార్లమెంటులో ప్రతి అంశంపై చర్చిస్తున్నారు...కానీ అసెంబ్లీలో అప్రజాస్వామికంగా వ్యవహరించి సభా గౌరవాన్ని మంట గలిపారు. ఈనేపథ్యంలోనే శాసన సభను కౌరవసభ కాకుండా గౌరవసభగా చేశాకే వస్తానని శపథం చేశాను. ఇసుక దోపిడీపైనా రికార్డులు తీసుకురావాలని హైకోర్టు చెప్తోంది. రికార్డులు ఇవ్వని ఈ దొంగ ప్రభుత్వాన్ని ఏం చేయాలి.? అధికారం, డబ్బు, నేరచరిత్రతో ఏమైనా చేయొచ్చని వారి ఆలోచన. వాలంటీర్లను విచ్చలవిడిగా వాడుతున్నారు. ఈ పోరాటం రాష్ట్ర భవిష్యత్ కోసం చేసే పోరాటం. లోక్ సత్తా మాదిరి అన్ని పార్టీలు ముందుకొచ్చి మనకు మద్దతు ఇవ్వాలి. సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని చంద్రబాబు కోరారు.

### రాష్ట్రాన్ని మత్తులో ముంచుతున్నారు

కొద్ది రోజుల క్రితం విశాఖపట్నం పోర్ట్‌కు డ్రగ్స్‌తో కూడిన 25 వేల కేజీల ఈస్ట్ పోడి బ్రెజిల్ నుండి వచ్చింది. గతంలో ఆఫ్ఘనిస్తాన్ నుంచి కూడా డ్రగ్స్ వచ్చాయి. ఏపీలో డ్రగ్స్ విపరీతంగా దొరుకుతున్నాయి. గతంలో మేము దీనిపై పోరాడితే పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. దాడులను నిరసిస్తూ నేను రెండు రోజులు దీక్ష చేశాను..ఫిర్యాదు చేసినా డీజీపీ పట్టించుకోలేదు. నిందితులపై చర్యలు తీసుకోకుండా మనవాళ్లపైనే కేసులు పెట్టారు. ఈ ఐదేళ్లలో గంజాయి, డ్రగ్స్ పై ముఖ్యమంత్రి ఒక్క సమీక్ష కూడా చేయలేదు. ముంద్రా పోర్టులో గతంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి...ఇందులో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రమేయముందని చెప్పినా ఇంతవరకూ ఆ కేసు ఏమైందో తెలీదు. నీకు జవాబుదారీతనం లేదా జగన్ రెడ్డి? నిన్న విశాఖలో పట్టుబడిన డ్రగ్స్ ఘటనలో వాళ్ల పార్టీ వ్యక్తే ఉన్నాడు...కానీ తిరిగి మనపై రాళ్లు వేస్తున్నారు. బ్రెజిల్ ప్రెసిడెంట్ కు శుభాకాంక్షలు చెబుతూ విజయసాయి ట్వీట్ చేశాడు...బ్రెజిల్ ప్రెసిడెంట్‌కు విజయసాయిరెడ్డికి సంబంధం ఏంటి? ఇదోక ఇంటర్నేషనల్ డ్రగ్ మాఫియా. ఈ ఐదేళ్లలో డ్రగ్స్ మాఫియాను పెంచి పోషించిన మిమ్మల్ని ఏమనాలి? మీ నాయకులతో చేయించి మీరే డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే పరీక్షల్లోనూ అక్రమాలకు పాల్పడ్డారు. గంజాయి, మాదకద్రవ్యాల భారీ వ్యాపారంతో అధికార పార్టీ వారు యువత జీవితాలతో ఆడుకుంటున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 25 రోజుల ప్రణాళిక

రాష్ట్రంలో కూటమి విజయలక్ష్యాన్ని చేరుకునేందుకు రానున్న 25 రోజుల్లో ప్రతి అభ్యర్థి చేపట్టాల్సిన కార్యక్రమాలను చంద్రబాబు వివరించారు. ఎన్నికల ప్రచారం ఎలా నిర్వహించాలి, పొత్తులోని మిత్రులను ఎలా కలుపుకుపోవాలి, ప్రజలతో ఎలా మమేకం కావాలి అనే అంశాలతోపాటు ఓ రాక్షసుడితో చేస్తున్న యుద్ధంలో ఎంత అప్రమత్తంగా ఉండాలో కూడా ఈ ప్రణాళికలో వివరించారు. త్వరలో తాను 160 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 160 సభల్లో పాల్గొంటానని చంద్రబాబు తెలిపారు. ప్రతి అభ్యర్థి కార్యక్రమాలను, ప్రయత్నాలను తాను గమనిస్తూనే ఉంటానని, 25 రోజుల తర్వాత కూటమి అభ్యర్థులందరితో మళ్లీ సమావేశమై తదుపరి కార్యాచరణను రూపొందించుకుందామని చంద్రబాబు చెప్పారు.

తరువాయి 3లో..

# దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ఇంటికి వెళ్లాల్సిన టైం వచ్చింది

**కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కర్నీ వదిలేది లేదు - విశాఖ డ్రగ్స్ వెనుక వైసీపీ నేతల హస్తం ఉంది**



రాప్తాడు (చైతన్యరథం): దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరులు ఇంటికి వెళ్లే టైం వచ్చిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆమె పూర్తిస్థాయి ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. [illegible]

**విశాఖ డ్రగ్స్ సరఫరా వెనుక వైసీపీ నేతలు హస్తం ఉంది**

[illegible]

## కూటమి గెలుపు.. చారిత్రక అవసరం: మూల్పూరి సాయి కల్యాణి



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపు చారిత్రక అవసరమని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి పేర్కొన్నారు. [illegible]

## టీడీపీలో చేరిన యనకండ్ల గ్రామ వైసీపీ నాయకులు

**పార్టీలోకి ఆహ్వానించిన బీసీ జనార్దన్ రెడ్డి**

బనగానపల్లె (చైతన్యరథం): నియోజకవర్గంలోని బనగానపల్లె మండలం, యనకండ్ల గ్రామం నుంచి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ నేత బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్టీలో చేరారు. [illegible]



[illegible]

## టీడీపీ నేతల ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గం

**ఘటనపై ఈసీ చర్యలు తీసుకోవాలి**

**డిమాండ్ చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



విజయవాడ (చైతన్యరథం): టీడీపీ నేతలకు సంబంధించిన ఫోన్‌లను అధికార పార్టీ నేతలు ట్యాపింగ్ చేస్తున్నారని, శనివారం విజయవాడలో జరిగిన టీడీపీ ప్రెస్ మీట్ లో ఈ విషయం [illegible]

**డ్రగ్స్ సరఫరాకు కేరాఫ్ విశాఖ**

[illegible]

## జగన్ పాలనలో రాష్ట్రం దివాలా



- అరాచకం ఫుల్.. అభివృద్ధి శూన్యం
- మండిపడ్డ మాజీమంత్రి నక్కా ఆనందబాబు

వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, అన్ని వ్యవస్థలు సర్వనాశనం చేశారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. [illegible]


నమ్ముకున్న భూమి
వైసీపీ నేతల కబ్జా పాలైతే...
నిస్సహాయ స్థితిలో
ప్రపంచంతోనే బంధం తెంచుకున్న
చేనేత కుటుంబం!
ఈ పాపం నీది
కాదా జగన్?